యువత క్రీడా స్ఫూర్తిని చాటాలి : అదనపు కలెక్టర్

జ్యోతి వెలిగించి యువజన క్రీడోత్సవాలను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్, సెప్టెంబరు 27 : యువత క్రీడా స్ఫూర్తిని చాటాలని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాలను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు, వివిధ కళల్లో యువత సత్తా చాటి, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. యువజనోత్సవాల్లో ప్రతిభావంతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన వారికి జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలకు చెందిన 630 మంది విద్యార్థులు నృత్యం, పెయింటింగ్, వ్యాసరచన, హ్యాండిక్రాఫ్ట్స్ తదితర పోటీల్లో పాల్గొని, తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

చెత్తను వేరు చేసి అందించండి..

మేడ్చల్ రూరల్, సెప్టెంబర్ 27: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ వార్డు ప్రజలకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. తడి, పొడి చెత్తను వేరువేరుగా పారిశుధ్య కార్మికులకు వేర్వేరుగా అందజేయాలని ప్రజలకు సూచించారు.

త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

● ఘనంగా తెలంగాణ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి

మేడ్చల్, సెప్టెంబరు 27 : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ నాగారెడ్డి, వైస్ చైర్మన్ చీర్ల రమేశ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో..

కాప్రా : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను శుక్రవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పద్మశాలీ టౌన్‌షిప్‌లో శ్రీ భావనారుషి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు సీతాఅంజనేయులు ఆధ్వర్యంలో బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు ఆచార్య కొండా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజానికి కొండాలక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుదేశ్, కార్యదర్శి రమేశ్, కోశాధికారి రామకృష్ణ, సుదర్శన్, నాగభూషణం, విశ్వేశ్వర్‌రావు, యాదగిరి, మల్లీశ్వరి,వసుధ, దమ్మాయిగూడ వార్డు సభ్యులు, పద్మశాలి టౌన్‌షిప్ సభ్యులు పాల్గొన్నారు.

బీసీ భవన్‌లో..

నేరేడ్‌మెట్ : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా శుక్రవారం ఓల్డ్ సఫిల్‌గూడ బీసీ భవన్‌లో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవుడు పిట్టల శ్రీనివాస్, నరసింహగౌడ్, సంపత్, గోపాల్, బాలరాజు, సుధాకర్, వంశీ, నురేందర్, నాగరాజు, భాస్కర్, దశరథనేత, వెంకటేశ్, ఆంజనేయులు, సాంబరాజు, సత్యనారాయణ, అజీజ్ పాషా, బీసీ నాయకులు పాల్గొన్నారు.

చిలుకానగర్ చౌరస్తాలో..

రామంతాపూర్ : ఉప్పల్ చిలుకానగర్ చౌరస్తాలో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కొండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సకినాల ప్రసాద్, సత్యగౌడ్, జగదీశ్, బాల్‌రాజు, శ్రీకాంత్, రవీందర్, తెలంగాణ సంపత్, పవన్‌కుమార్, రఘు, మహేందర్,డాక్టర్ రాజు, రాజేశం, వెంకట్‌రెడ్డి, రాజు, నర్సింగ్, సుదర్శన్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో..

మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్లు కౌకుంట్ల చంద్రారెడ్డి, వసుపతి ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు మల్లేశ్‌యాదవ్ నరేందర్ రెడ్డి, కమిషనర్లు రాజేందర్‌కుమార్, నాగమణి, మేనేజర్లు చంద్రశేఖర్, వెంకటేశ్, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు.. కొండా

జవహర్‌నగర్ : తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన ఆద్యుడు, ఆదర్శప్రాయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జవహర్‌నగర్ మేయర్ శాంతి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఆర్‌వో ప్రభాకర్‌యాదవ్, కార్పొరేటర్లు లలితాయాదవ్, శారదామనోధర్‌రెడ్డి, రవి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గుండ్లపోచంపల్లిలో..

మేడ్చల్ రూరల్ : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆచార్య చిత్రపటానికి పాలకర్గ సభ్యులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ స్వామి, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున్ ముదిరాజ్, హేమంత్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు దేవేందర్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది

జవహర్‌నగర్ : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మేయర్ శాంతి తదితరులు

నాగారంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, అధికారులు, కౌన్సిలర్లు

దమ్మాయిగూడ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ ప్రణీతాశ్రీకాంత్‌గౌడ్, అధికారులు, కౌన్సిలర్లు

కాప్రా : పద్మశాలీ టౌన్‌షిప్‌లో కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న భావనారుషి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు సీతాఆంజనేయులు, సభ్యులు

నేరేడ్‌మెట్ : బీసీ భవన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

రామంతాపూర్ : చిలుకానగర్ చౌరస్తాలో కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మెహర్‌బాబా కాలనీలో స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ స్వర్ణరాజు

కాప్రా, సెప్టెంబర్ 27 : ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి, కాలనీల్లో సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కాప్రా డివిజన్ మెహర్ బాబా కాలనీలో కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణితో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీలను అభివృద్ధిపర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. మెహర్ బాబా కాలనీలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రోహిత్, బీఆర్‌ఎస్ నాయకులు నవీన్‌గౌడ్, ఇంద్రయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులు బిల్లులు సకాలంలో చెల్లించాలి

కీసర, సెప్టెంబర్ 27; వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని కీసర విద్యుత్ ఏఈ మురళీకృష్ణ కోరారు. కీసర సబ్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులు ప్రతినెలా క్రమం తప్పకుండా విద్యుత్ బిల్లులు చెల్లించి మెరుగైన సేవలు పొందాలని సూచించారు. కీసర విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఇండ్లు, పరిశ్రమల నుంచి కోటి రూపాయలకుపైగా విద్యుత్ బకాయిలు ఉన్నాయని తెలిపారు. వినియోగదారులు సెల్‌ఫోన్ నుంచి గూగుల్, ఫోన్ పేతోపాటు ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చని ఆయన పేర్కొన్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లస్థలాల కోసం కృషి

సమావేశంలో మాట్లాడుతున్న టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్‌రెడ్డి

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 27: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు వచ్చేలా కృషి చేయనున్నట్లు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని ఫంక్షన్‌హాల్‌లో ఆ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సుముఖంగా ఉందని, ఇందుకోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల్లో కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉన్న జర్నలిస్టుల సమాచారం సేకరిస్తున్నట్లు చెప్పారు. అనంతరం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జి. బాలరాజు, వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి జర్నలిస్టు ఏదో ఒకచోట మాత్రమే దరఖాస్తు చేయాలని, సొసైటీలో ఉన్నట్లయితే వాటి నుంచి ఎన్‌ఓసీ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. శనివారం సాయంత్రంలోగా దరఖాస్తు ఫారాలను అందజేయాలని కోరారు. సమావేశంలో టీయూడబ్ల్యూజే గ్రామీణ విలేకర్ల సంక్షేమ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎన్. బాలరాజు, జిల్లా కోశాధికారి భిక్షపతి, భాస్కర్‌రెడ్డి, రాములు, వెంకటేశ్, పాత్రికేయులు విశాల్ యాదవ్, సన్నెల్‌రెడ్డి, మోహన్‌రావు, రాయుడు, ఏవీ రమణారెడ్డి, లవకుమార్, శివకుమార్, శ్రీకాంత్, రవియాదవ్, కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ ఫొటోగ్రఫీ డే

మల్లాపూర్, సెప్టెంబర్ 27 : వరల్డ్ ఫొటోగ్రఫీ డేను పురస్కరించుకొని శుక్రవారం ఫోకస్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్, కాప్రా ఆధ్వర్యంలో చక్రీపురంలోని సిరి గార్డెన్‌లో స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ జె. ప్రభుదాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఫొటోగ్రాఫర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం క్రికెట్ పోటీల్లో గెలుపొందిన ఫొటోగ్రాఫర్స్, అసోసియేషన్ ప్రతినిధులకు బహుమతులందజేశారు.

నేడు బ్రాహ్మణ ఫెడరేషన్ సమావేశం

రామంతాపూర్, సెప్టెంబర్ 27 : కార్తిక వనసమారాధన విషయాలను చర్చించేందుకు శనివారం మధ్యాహ్నం ముషీరాబాద్ గంగపుత్ర కాలనీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సమావేశం కానున్నట్లు ఆల్ బ్రాహ్మణ్ ఫెడరేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు దోర్నాల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంగు నర్సింహమూర్తి తెలిపారు. సమావేశంలో బ్రాహ్మణ సంఘాల పరిచయం, సమన్వయ కమిటీల ఏర్పాటుపై చర్చించనున్నట్లు తెలిపారు. బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు సమావేశానికి హాజరు కావాలన్నారు. వివరాలకు 9440475051 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

తెలంగాణ సాధనకు ఊపిరిపోసింది ఉద్యమకారులే..

జవహర్‌నగర్ : తెలంగాణ సాధనకు ఊపిరిపోసింది ఉద్యమకారులేనని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జవహర్‌నగర్ అధ్యక్షుడు పిన్నోజు సుధాకర్‌చారి అన్నారు. హరిహరకళాభవన్‌లో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పిన్నోజు సుధాకర్‌చారి ఆధ్వర్యంలో శుక్రవారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ఉద్యమకారులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ కారులకు దక్కిన గౌరవమే తెలంగాణ ఉద్య మకారులకు దక్కాలన్నారు. కార్పొరేటర్ లలితాయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాశ్, వెంకటేశ్, సిద్ధులుయాదవ్, పౌలు, సోమయ్య, నర్సింహ, కృష్ణయాదవ్, ఎల్లస్వామి, రమేశ్‌చారి, అహ్మద్‌పాషా, నర్సింహయాదవ్, అనంతలక్ష్మి తదితరులు తరలి వెళ్లారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

జవహర్‌నగర్, సెప్టెంబర్ 27: జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి చెన్నాపురం చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. సబ్ ఇన్‌స్పెక్టర్ రామునాయక్ తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్‌కార్పొరేషన్ చెన్నాపురం చెరువులో మహిళ మృతదేహం ఉన్నట్లు జాలరులు గుర్తించారు. వెంటనే 100కు డయల్ చేయగా.. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మున్సిపల్ సిబ్బంది సాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. మృతురాలికి సుమారు 40 ఏండ్ల వయసు ఉంటుందని, నల్ల జాకెట్, పూలరంగు చీర, మెడలో పుస్తెలతాడు ఉందని తెలిపారు. మూడు రోజుల క్రితమే చెరువులో పడి ఉండొచ్చని పోలీసులు పేర్కొంటున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానాకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆచూకీ తెలిసినవారు 8712579961 నంబర్‌లో సంప్రదించాలని సీఐ తెలిపారు.

సీనియర్ సిటిజన్లకు న్యాయం చేయండి..

పీర్జాదిగూడ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలువురు సీనియర్ సిటిజన్స్ తమకు వసతులు కల్పించాలని శక్రవారం మేయర్ అమర్‌సింగ్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొడె పోచయ్య, ప్రధానకార్యదర్శి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. – పీర్జాదిగూడ

రుణమాఫీ పూర్తిచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

కీసర, సెప్టెంబర్ 27: రాష్ట్రంలో రైతులందరికీ రుణమాఫీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదల నిర్మాణాలు కూల్చివేయడం అన్యాయమని బీఆర్‌ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి సుంకరి వెంకటేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. కీసర మండలం భోగారం గ్రామంలో సుమారు 40 మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. అధికారులు నామమాత్రంగానే గ్రామాల్లో సర్వేలు చేశారని అన్నారు.

విజ్ఞాన ప్రదర్శనలతో వినూత్న ఆవిష్కరణలు

● మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామిరెడ్డి

విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను తిలకిస్తున్న ప్రిన్సిపాల్ రామస్వామిరెడ్డి, ఎంఎస్‌ఎంఈ ఏడీ కేసీ చౌదరి తదితరులు

మేడ్చల్, సెప్టెంబరు 27 : విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో దోహద పడుతాయని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామిరెడ్డి అన్నారు. కళాశాలలో 'విశేష్ 2కే 24' పేరుతో నిర్వహిస్తున్న రెండు రోజుల ప్రాజెక్టు ఎక్స్‌పో కార్యక్రమాన్ని శుక్రవారం ప్రిన్సిపాల్ ప్రారంభించి మాట్లాడారు. కళాశాలలో ప్రతి ఏటా ప్రాజెక్ట్ ఎక్స్‌పో నిర్వహిస్తున్నామన్నారు. నవ కల్పన ప్రాజెక్టులను గుర్తించి, ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రతి నాలుగేండ్లకోసారి జాతీయ స్థాయిలో స్టార్ట్ ఇండియా హ్యాకథాన్ నిర్వహిస్తుందని తెలిపారు. ఎంపిక చేసిన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించడానికి ఈ సంవత్సరం రూ. 60 వేల కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించిందని చెప్పారు. ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇంజినీరింగ్ పరిజ్ఞానంతో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారాలు సూచించాలన్నారు. ప్రధానంగా వర్షాకాలంలో మురుగు నీటి కాల్వలు పొంగిపొర్లడం ద్వారా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుందని, నాలాల్లోని అవరోధాలను గుర్తించి, మురుగు ప్రవాహాలను క్రమబద్ధం చేసే ఆలోచనలు చేయాలన్నారు. ఎంఎస్‌ఎంఈ బాలానగర్ శాఖ ఏడీ కేసీ చౌదరి మాట్లాడుతూ.. సృజనాత్మక ఆలోచనలకు రూ.15 లక్షల వరకు ఆర్థిక సాయం చేసే అవకాశం ఉందన్నారు. ఇన్నోవేషన్ సూచిలో 2015లో 81 స్థానంలో ఉన్న భారత్ ప్రస్తుతం 40వ స్థానానికి ఎగబాకిందన్నారు. స్వావలంబన దిశగా దేశం అడుగులు వేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సమన్వయకర్తలు డాక్టర్ సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ దీనబాబు, డాక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల పంపిణీలో పక్షపాత ధోరణి

● బోడుప్పల్ మున్సిపల్ సమావేశంలో బీఆర్‌ఎస్, బీజేపీ కార్పొరేటర్ల ఆందోళన

● నిధుల కేటాయింపుతో సద్దుమణిగిన వివాదం

పేదలకు ఇంటి నంబర్లు కేటాయించాలని మేయర్ అజయ్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు

బోడుప్పల్, సెప్టెంబర్ 27 : మున్సిపల్ నిధుల పంపిణీలో డివిజన్ల వారీగా సమన్యాయం పాటించ లేదంటూ బోడుప్పల్ బీఆర్‌ఎస్, బీజేపీ కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అధ్యక్షత జరిగింది. ఈ సమావేశంలో రూ. 30.55 కోట్లతో 28 అభివృద్ధి పనులు చేపట్టేందుకు కౌన్సిల్ తీర్మానించింది. అయితే బీఆర్‌ఎస్, బీజేపీ కార్పొరేటర్లు తమ డివిజన్లకు నిధులు కేటాయించడం లేదని, నిధుల పంపిణీలో మేయర్ అజయ్ యాదవ్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశారు. అనంతరం మేయర్ నిధులు కేటాయించడంతో వివాదం సద్దుమణిగింది. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని 12,13వ డివిజన్లలో నిరుపేదలకు ఇంటి నంబర్లు కేటాయించాలని కార్పొరేటర్లు దానగళ్ల అనిత, బొమ్మక్ కల్యాణ్‌కుమార్ మేయర్‌కు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతా హీ సేవా

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 27: మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలను తొలగించి పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దేశ సేవలో ముందుండాలని కోరారు. ఎన్‌ఎస్ ఎస్ అధికారులు డాక్టర్ జీఎన్ జగన్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ హరితరాజేశ్, శైలజ, లలిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

పోచారం మున్సిపాలిటీలో బైక్‌ర్యాలీ

ఘట్‌కేసర్ : పోచారం మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చైర్మన్ కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ నుంచి నారపల్లి భాగ్యనగర నందనవనం వరకు జరిగిన ర్యాలీలో మున్సిపాలిటీ అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

పోచారం మున్సిపాలిటీలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 27 : పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. వరల్డ్ టూరిస్ట్ డే సందర్భంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం శిల్పనగర్ పార్కులో మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కమిషనర్ రాజేందర్‌కుమార్, మేనేజర్ చంద్రశేఖర్,కౌన్సిలర్లు అనంత్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు అంజనేయులుగౌడ్(అంజన్న), అధికారులు రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మేడ్చల్, సెప్టెంబరు 27 : శామీర్‌పేట మండలం తుర్కపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల పనుల కారణంగా ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తుర్కపల్లిలోని గృహ, వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

పోచారం మున్సిపాలిటీ పరిధిలో..

ఘట్‌కేసర్ : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అన్నోజిగూడ, ఎస్‌ఎల్‌ఎన్ కాలనీ, ఎల్‌ఐజీ కాలనీ,జయపూర్ కాలనీ,సత్యనారాయణ కాలనీ,సాయినగర్ కాలనీ, ఇందిరానగర్, పాత గ్రామం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నారపల్లి ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 12:30 వరకు జోడిమెట్ల ఫీడర్ పరిధిలోని జోడిమెట్ల క్రాస్‌రోడ్స్, అన్నానగర్, కాకతీయ నగర్, డాక్టర్స్ కాలనీ, అరుంధతి, స్వర్ణగిరి, వైష్ణవికాలనీ, చౌదరిగూడ గ్రామాల్లో, సాయంత్రం 3 నుంచి 4:30 గంటల వరకు నారపల్లి ఫీడర్ పరిధిలో కొర్రెముల, చౌదరిగూడ పాత పంచాయతీ కార్యాలయం, వెంకటాపురం, మక్త, తెనుగుగూడెం తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వివరించారు.